WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టై ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 210 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శనివారం 26 జూలై 2025 | వెల : 2-00



## ఓబీసీల చరిత్రను ఆర్ఎస్ఎస్ చెరిపేసింది

- కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ
- ఓబీసీల చరిత్రను ఉద్దేశపూర్వకంగా చెరిపేశారు
- దేశంలో దళితుల చరిత్రను అంబేద్కర్ అర్థం చేసుకున్నారు
- 50 శాతం రిజర్వేషన్ల గోడ బద్దలు కొడతాం

# పీ4లో నేను సైతం



- కొన్ని కుటుంబాలను దత్తత తీసుకున్న సీఎం చంద్రబాబు
- 'జీరో పావర్టీ పీ4' సమీక్షలో వెల్లడించిన సీఎం
- రాష్ట్రంలో ఇప్పటివరకు 5,74,811 బంగారు కుటుంబాల దత్తత
- ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఎక్కడున్నా... వారందరినీ ఈ కార్యక్రమంలో మమేకం చేయాలి
- ప్రవాసాంధ్రులను కూడా భాగస్వామం చేసేందుకు ఏపీ ఎన్నార్టీ సొసైటీ సాయం తీసుకోవాలి

స్వర్ణసాగరం అమరావతి

రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సంకల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. తాను కూడా కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్టు...శుక్రవారం సచివాలయంలో జీరో పావర్టీ పీ4పై జరిగిన సమీక్షలో అధికారులకు స్పష్టం చేశారు. పేదరికంపై చేస్తున్న పోరులో తనతో పాటు తన కుటుంబ సభ్యులు కూడా భాగస్వాములు అవుతారని చెప్పారు. అందరిలో చైతన్యం నింపేలా... మరింత మంది సంపన్నులు మార్గదర్శులుగా ముందుకు వచ్చేలా తన నిర్ణయం - మిగతా3లో



ఐఏఎస్ శ్రీలక్ష్మి పూర్తిస్థాయి

## విచారణ ఎదుర్కోవాల్సిందే!

- ఓఎంసీ కేసులో హైకోర్టు స్పష్టీకరణ
- శ్రీలక్ష్మికి హైకోర్టు గతంలో ఊరట
- కల్పించడంపై సుప్రీంకు వెళ్లిన సీబీఐ
- మళ్లీ విచారించాలని హైకోర్టుకు ఆదేశం
- రెండోసారి విచారించి శ్రీలక్ష్మి పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు ధర్మాసనం

## ఆపరేషన్ సిందూర్ ఆన్‌లోనే ఉంది



- చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్
- యుద్ధ సంసిద్ధత అనేది చాలా హైలెవెల్‌లో ఉండాలి
- యుద్ధ సామర్థ్యాన్ని పెంపుదించుకోవడానికి ప్రతి గడియా, ప్రతి నిమిషం కూడా చాలా అవసరం

## ఆరు నూరైనా.. మూడేళ్లలో అమరావతి పూర్తి



- మార్చి నాటికి ప్రభుత్వ భవనాలు నిర్మించి వసతులు కల్పిస్తాం
- గత ప్రభుత్వం అమరావతిపై కక్షతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసింది
- ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేసింది
- మీడియాతో మంత్రి నారాయణ

## చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకు?

- ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంపై వైఎస్ షర్మిల విమర్శలు
- చంద్రబాబు గారు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్.
- ఆగస్ట్ 15న మహిళలకు ఉచిత బస్సు అంటున్నారు
- ఉచిత బస్సు పథకం జిల్లాల వరకే పరిమితం చేస్తారట.



మా నేత తలరాతలు మారిస్తే..

## జగన్ తలకాయలు తీస్తాడు

## : మంత్రి నిమ్మల



స్వర్ణసాగరం తిరుపతి

'బాధల్లో ఉన్న ప్రజల తలరాతలను మా ర్చేందుకు మా నాయకుడు చంద్రబాబు ప్రయత్నిస్తుంటే, తలకాయలను తీసే పనిలోజగన్ వున్నాడు' అని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. తిరుపతిలో శుక్రవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మీడియాతో మాట్లాడారు. గత ఐదేళ్ల వైసీపీ పాలన అంతా అరాచకం, కక్షలు, కేసులు, వేధింపులతో సాగితే కూటమి ప్రభుత్వంలో స్వేచ్ఛ, సంతోషాలతో ప్రజలు జీవనం సాగిస్తున్నారన్నారు. వైసీపీ వస్తే విచారణ లేకుండా లోపలేస్తామని పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి అంటున్నారని, అంటే వైసీపీ నేతలు తమ కక్షలు, పగలు తీర్చుకోవడానికి, ప్రజలను వేధించడానికి మళ్లీ అధికారంలోకి రావాలనుకుంటున్నారని మంత్రి నిమ్మల విమర్శించారు.



## భారత్‌లో తొలి హైడ్రోజన్ కోచ్ పరీక్ష విజయవంతం

- హైడ్రోజన్ ఇంధనంతో నడిచే ఈ రైళ్లు.. కాలుష్యాన్ని తగ్గించడంలో కీలకపాత్ర పోషిస్తాయి.
- పర్యావరణానికి హానికరం కాని, స్వచ్ఛమైన ఇంధన వనరుల వైపు భారత్ అడుగులు వేస్తోంది
- ఇది భారతీయ రైల్వేను మరింత టెక్నాలజీ పరంగా అభివృద్ధి చేయడంతో ముందడుగు పడింది

# పీ-4 మోడల్‌లో బీసీ హాస్టళ్ల అభివృద్ధి

- 20 శాతం మంది పేదలను ఆదుకునేలా పీ-4 కార్యక్రమం రూపొందించారు
- మార్గదర్శులు, బంగారు కుటుంబాల పేరుతో ఎంతో సదుద్దేశంతో రూపొందించిన కార్యక్రమంలో భాగస్వాములు కావాలి
- బీసీ హాస్టళ్ల మెరుగుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ



స్వర్ణసాగరం అమరావతి

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీ-4 మోడల్ లో వెనుకబడిన తరగతుల హాస్టళ్లను అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. దీనిలో భాగంగా దాతలు, ఎన్టీఆర్ విదేశీ విద్యా పథకం కింద లబ్ధి పొంది ఉన్నత స్థితిలో ఉన్న విద్యార్థుల సాయం తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ లో భాగంగా రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబునాయుడు పీ-4 మోడల్ కు శ్రీకారం చుట్టారన్నారు. సామాజిక బాధ్యత కింద ఆర్థికంగా ఉన్నత స్థితిలో ఉన్న10 శాతం మంది ధనికులు... 20 శాతం మంది పేదలను - మిగతా3లో

## 3 గంటలు.. 40 ప్రశ్నలు



స్వర్ణసాగరం, నెల్లూరు (క్రైం)

టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పోలీసుల విచారణకు హాజరయ్యారు. శుక్రవారం నెల్లూరులోని రూరల్ డీఎస్పీ కార్యాలయానికి న్యాయవాదులతో కలిసి వచ్చారు. డీఎస్పీ శ్రీనివాసరావు ఆయన్ను విచారించారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విచారణ సాగింది. డీఎస్పీ 40 ప్రశ్నలు సంధించారు. అన్నిటికీ ఆయన రాతపూర్వకంగా సమాధానాలు ఇచ్చారు. అనంతరం బయటకు వచ్చిన ప్రసన్న మీడియాతో మాట్లాడారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రతి విమర్శలు సహజమని, వీటిపై కేసులు పెట్టుకుంటూ పోతే కోర్టు హాలులు, జైళ్లు పట్టవన్నారు.కోవూరు సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్‌తో పాటు మరో నలుగురు నవ్వారని కేసులు నమోదు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

## మూడురెట్లు నింగిలోకి శాటిలైట్లు.. త్వరలో నాసా ఉపగ్రహాన్ని ప్రయోగిస్తాం

- ప్రస్తుతం భారత్‌కు చెందిన శాటిలైట్లు ప్రస్తుతం 55 ఉన్నాయి
- 2040 నాటికి భారత్ స్పేస్ టెక్నాలజీ, మౌలిక సదుపాయాల పరంగా ప్రపంచంలోని ఇతర దేశాలతో సమానంగా ఉంటుంది
- భారత్ 2035 నాటికి పూర్తిస్థాయిలో అంతరిక్ష కేంద్రాన్ని నిర్మిస్తుంది
- ఇస్రో చైర్మన్ వీ నారాయణన్



స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# ఆరు నూరైనా.. మూడేళ్లలో అమరావతి పూర్తి

**అమరావతి** రాజధాని నిర్మాణంపై కొంతమంది పనిగట్టుకుని చేసే దుష్ప్రచారాలు నమ్మవద్దని మంత్రి నారాయణ అన్నారు.. .ప్రజలకు,అమరావతి రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మూడేళ్లలో ఖచ్చితంగా నూటికి నూరు శాతం రాజధాని పనులు పూర్తిచేసి తీరుతామన్నారు. అమరావతిలో జరుగుతున్న ప్రభుత్వ భవనాల నిర్మాణ పనులను పరిశీలించారు మంత్రి...సీఆర్డీఏ ఇంజినీర్లతో కలిసి నేలపాడులోని నాన్ గెజిటెడ్ అధికారులు,గెజిటెడ్ అధికారులు టైప్ - 1,టైప్ -2,గ్రూప్- డి ఉద్యోగుల క్వార్టర్లను పరిశీలించారు...అక్కడ పనులు జరుగుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు మంత్రి...ఆ తర్వాత నేలపాడులో మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం అమరావతిపై కక్షతో ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసింది...ఆర్ధిక వ్యవస్థను సర్వనాశనం చేసింది...అమరావతి విషయంలో తీసుకున్న నిర్ణయాలతో వాటిని సరిదిద్దేందుకు ఏడాది పట్టింది...పాత టెండర్లు రద్దు చేయలేదు.కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించలేదు...న్యాయపరమైన సమస్యలు రాకుండా ఉండేందుకు కమిటీలు వేసి అన్నీ పరిష్కరించాల్సి వచ్చింది..ఆ తర్వాత గతంలో మధ్యలో నిలిచిపోయిన నిర్మాణాల పటిష్టత విషయంలో ఐఐటీ చెన్నై,ఐఐటీ హైదరాబాద్ నిపుణులతో కమిటీలు వేసాం...ఎట్టకేలకు అన్ని నివేదికల ఆధారంగా తిరిగి కొత్తగా టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాం... ప్రస్తుతం అమరావతిలో సుమారు పదివేల మంది కార్మికులు పనిచేస్తున్నారు...అవసరమైన యంత్రాలు కూడా ఇప్పటికే పనుల్లో ఉన్నాయి. నాన్ - గెజిటెడ్ ఆఫీసర్స్ కోసం మొత్తం 21 టవర్లలో 1995 ఫ్లాట్లు నిర్మిస్తున్నాం... వీటిలో 9 టవర్ల నిర్మాణం పూర్తయింది...మిగతా టవర్ల నిర్మాణం డిసెంబర్ నెలాఖరుకు పూర్తవుతుంది...ఇక గెజిటెడ్ ఆఫీసర్ల కోసం మొత్తం 14 టవర్లలో 1140 ఫ్లాట్లు నిర్మిస్తున్నాం...వీటిలో 11 టవర్ల నిర్మాణం పూర్తయింది... మరో 5 టవర్ల నిర్మాణం వేగంగా జరుగుతుంది...భవనాల నిర్మాణాలతో పాటు రోడ్లు,తాగునీరు, డ్రైనేజి నిర్మాణాలు కూడా సమాంతరంగా జరుగుతున్నాయి..మొత్తం 4000 ఫ్లాట్ల నిర్మాణంతో ఒక టౌన్ షిప్ తయారుకానుంది.. కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా ఇక్కడ నివాసం ఉండే వారికోసం అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నాం...ఎస్ ఆర్ ఎం,విట్ యూనివర్శిటీలు అమరావతిలో మెడికల్ కాలేజీలు నెలకొల్పుతున్నాయి... ముందుగా ఈ రెండు యూనివర్శిటీలు 50 చొప్పున పడకలతో రెండు హాస్పిటల్స్ వచ్చే మార్చి నాటికి అందుబాటులోకి తీసుకురానున్నాయి... అలాగే ఈ రెండు యూనివర్శిటీలు రెండు సీబీఎస్ఈ స్కూల్స్ వచ్చే విద్యాసంవత్సరం నాటికి ఏర్పాటుచేయనున్నాయి...ఇలా అమరావతి నిర్మాణం అన్ని వసతులతో పూర్తిచేస్తున్నామన్నారు మంత్రి నారాయణ.

**సింగపూర్ ప్రభుత్వాన్నీ వేధించిన వైసీపీ**

గత ప్రభుత్వానికి ఒక నగరం నిర్మాణం ఎలా చేయాలో అవగాహన లేదు...2014%-%19 మధ్య సింగపూర్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నాం..ఆ దేశ ప్రధాని,ఇతర అధికారులతో చర్చించి కమిటీలు వేసి అమరావతి అభివద్ధి కోసం ముందుకెళ్లాం...రాజధానిలో 1450 ఎకరాలు భూమిని స్విస్ ఛాలెంజ్ విధానంలో 42:58 నిష్పత్తిలో కేటాయించాం.. దీనివల్ల అమరావతికి పెద్ద కంపెనీలు,బ్యాంకులు వస్తే పెద్ద ఎత్తున ఉద్యోగాలు వచ్చేవి.అయితే గత వైసీపీ ప్రభుత్వం సింగపూర్ అధికారులపై కేసులు పెట్టారు...అక్కడికి వెళ్లి మరీ వారిని వేధించారు...దీంతో సింగపూర్ ప్రభుత్వానికి ఏపీ సర్కార్ కు మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి...సింగపూర్ పర్యటనలో ఏపీ ప్రభుత్వంపై ఉన్న ముద్ర పోగొట్టుకునేలా సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో సమావేశాలు జరుగుతాయని వెల్లడించారు.

# పీ-4 మోడల్‌లో బీసీ హాస్టళ్ల అభివృద్ధి

-మొదటిపేజీ తరువాయి

ఆదుకునేలా పీ-4 కార్యక్రమం రూపొందించారన్నారు. మార్గదర్శులు, బంగారు కుటుంబాల పేరుతో ఎంతో సదుద్దేశంతో రూపొందించిన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, బీసీ హాస్టళ్ల అభివృద్ధికి సహకారమందించాలని ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులకు మంత్రి సవిత పిలుపునిచ్చారు. 2016-19 మధ్య కాలంలో ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం కింద లబ్ధి పొందిన ఎందరో విద్యార్థులు నేడు అత్యున్నత స్థానాల్లో ఉండడం ఎంతో ఆనందకరమన్నారు. ఇలా ప్రభుత్వ సహకారంతో ఆర్థికంగా ఉన్నత స్థానాలల్లో ఉన్న వారు తమకు తోచిన రీతిలో వెనుకబడిన తరగతుల హాస్టళ్లలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు సాయమందించడానికి ముందుకు రావాలని కోరారు.

**ప్రజా భాగస్వామ్యంతో హాస్టళ్ల నిర్వహణ**

ప్రభుత్వపరంగా బీసీ హాస్టళ్ల మెరుగుకు సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని మంత్రి సవిత తెలిపారు. సకాలంలో డైట్ బిల్లులు, కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తోందన్నారు. విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరుతో విద్యా మిత్ర కిట్లు పంపిణీ చేశామన్నారు. తల్లికి వందనం పథకం ఇంట్లో ఎందరు విద్యార్థులు ఉంటే అందరికీ రూ.13 వేల చొప్పున్న



అందజేశామన్నారు. బీసీ హాస్టళ్లలో సీసీ కెమెరాలు, ఇన్వర్టర్లు, ఆర్వో ప్లాంట్లు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇలా బీసీ బిడ్డలకు నాణ్యమైన భోజనం పాటు భద్రతతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు. అదే సమయంలో సామాజిక సేవపై ఆసక్తి కలిగే దాతల సాయంతో పేద విద్యార్థులకు స్వల్ప కాలంలో మెరుగైన సౌకర్యాలు అందించగలుగుతామన్నారు. పీ-4 విధానంలో ప్రజల భాగస్వామ్యంతో హాస్టళ్ల నిర్వహణ మరింత సులభంగా మారుతుందని మంత్రి తెలిపారు.

**ఈ మెయిళ్లతో సంప్రదింపులు**

కార్పొరేట్ కు ధీటుగా బీసీ హాస్టళ్లలో విద్య అందించడంతో పాటు సౌకర్యాలు కల్పించాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సవిత తెలిపారు. దీనిలో భాగంగా ఎన్టీఆర్ విదేశీ విద్యాదరణ పథకం విద్యార్థులు తమకు తోచినరీతిలో బీసీ హాస్టళ్లకు అండగా ఉండాలని కోరుతున్నామన్నారు. ఈ మేరకు వారందరికీ ఈ మెయిళ్ల ద్వారా సంప్రదించినట్లు మంత్రి వెల్లడించారు. ఏదైనా హాస్టల్ ను దత్తత తీసుకోవొచ్చునన్నారు. ఒకరిద్దరు విద్యార్థులను దత్తత తీసుకుని, వారి ఉన్నత విద్యకు తోడ్పాటు అందించాలని సూచించారు. తమ స్థాయికి తగిన రీతిలో మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మించడం, మరమ్మతులు చేయడం, తాగునీటి కల్పనకు ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయడం వంటి పనులకు ఆర్థిక సాయమందించొచ్చునన్నారు. విద్యుత్ సదుపాయం కోసం సోలార్ విద్యుత్ ప్యానెళ్లు కూడా ఏర్పాటు చేయొచ్చునన్నారు. దాతలు అదనపు వసతుల గదుల నిర్మాణంతో పాటు లైబ్రరీలు కూడా ఏర్పాటు చేయొచ్చునన్నారు. ఇన్వర్టర్లు, సీసీ కెమెరాలు, కంప్యూటర్లతో పాటు విద్యార్థులకు అవసరమయ్యే ఎలక్ట్రానిక్ వస్తువులు కూడా అందజేయొచ్చునన్నారు. హాస్టళ్ల పరిసరాలను సుందరీకరణకు కూడా దాతలు ముందుకు రావొచ్చునన్నారు. నిర్మాణాలు, మెటీరియళ్లపై దాతలు పేర్లు ప్రచురిస్తామని, దీనివల్ల మరింత మంది స్ఫూర్తి పొందడానికి అవకాశం కలుగుతుందని మంత్రి తెలిపారు. సామాజిక సేవ పట్ల ఆసక్తి కలిగి, పేద బీసీ విద్యార్థులకు అండగా నిలవాలనుకున్నవారు

# ఎమ్మెల్యే పాశం దళిత బాంధవ్యుడు : దువ్వూరు మధు రెడ్డి



వాకాడు స్వర్ణసాగరం

గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ నియోజకవర్గ దళితుల బాంధవ్యుడుగా కీర్తింపబడుతున్నాడని సమస్యతో ఆయన వద్దకు వెళ్లిన దళితులకు పార్టీతో సంబంధం లేకుండా పరిపూర్ణంగా పరిష్కారం చూపుతున్న నేతగా దళితులు కొనియాడుతున్నారని టిడిపి వాకాడు మండల అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన స్థానిక ఇరిగేషన్ గెస్ట్ హౌస్ లో గురువారం వైసీపీ నేతలు బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పై చేసిన విమర్శలకు కౌంటర్‌గా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, వైసీపీ సమన్వయకర్త మేరిగ మురళి కూటమి ప్రభుత్వంపై చేసిన విమర్శల్లో వాస్తవం లేదన్నారు. గత వైసిపి ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని రాజారెడ్డి రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాన్ని నడిపితే, కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగంతో పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. తమ నాయకుడు చంద్రబాబు నాయుడు ఏనాడు తన రాజకీయ జీవితంలో కక్షపూరిత రాజకీయాలకు తెర తీయలేదని, ఆ సంస్కృతిని, నోటి దురుసు వ్యాఖ్యలను, అక్రమ కేసులను, హత్యలను ప్రేరేపించింది జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ ప్రభుత్వమేనన్నారు. రాష్ట్రంలో వివిధ పెట్టుబడులతో సంపదను సృష్టిస్తూ, అభివృద్ధి సంక్షేమమును సమపాలుగా పాలన సాగిస్తున్నారని. ఏసి రూముల్లో కూర్చుని ఏసీ కార్లలో తిరుగుతూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందడం లేదని కూటమి ప్రభుత్వం పై నోరు పారేసుకోవడం తగదన్నారు. కార్లు దిగి ప్రజల్లో తిరిగితే చంద్రబాబు పాలలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో తెలుసుకోవచ్చున్నారు. ఇప్పటికే చెప్పిన మేరకు పెన్షన్ పెంపు, మహిళలకు మూడు ఉచిత సిలిండర్లు, తల్లికి వందనంతో ప్రతి విద్యార్థికి **13000**, తమ ప్రభుత్వం అమలు చేసిందని, వచ్చే నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం నిరుద్యోగ భృతిని కూడా అందజేస్తామన్నారు. కూటమి ప్రభుత్వ ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ ప్రజలందరకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను తీరుస్తున్న ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పై వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జడ్పిటిసి రైతు రామకృష్ణ దళితులను ఎమ్మెల్యే అనగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని, ఎన్నికల సందర్భంలో కూటమి ప్రభుత్వ మాజీ సర్పంచ్ ను రామకృష్ణ వర్గీయులు దాడి చేసి చెయ్యి విరిస్తే, కూటమి నేతలంతా రామకృష్ణ పై కేసు పెట్టాలని ఎమ్మెల్యే పై ఒత్తిడి తెచ్చినా, జడ్పిటిసి కూడా కేవలం దళితుడు అన్న ఉద్దేశంతో వ్యతిరేక పార్టీ అయినప్పటికీ కేసు లేకుండా చేసిన ఘనత తమ ఎమ్మెల్యేదని గుర్తు చేశారు. అలాంటి ఎమ్మెల్యే పై రామకృష్ణ విమర్శలు చేయడం తగదన్నారు.

**మండల రాజకీయాల్లో కొడవలూరుది శకుని పాత్ర : పురుషోత్తమ రెడ్డి**

మండల రాజకీయాలలో కొడవలూరు భక్తవత్సల రెడ్డి శకుని పాత్ర పోషిస్తున్నారని మాజీ వైస్ ఎంపీపీ, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పాపారెడ్డి పురుషోత్తమ రెడ్డి ఆరోపించారు. వాకాడులో పవిత్రమైన స్వర్గీయ బాలకృష్ణారెడ్డి కళాక్షేత్రంలో రాజకీయ ఓనమాల నేర్చుకున్న కొడవలూరు భక్తవత్సల రెడ్డి అదే పవిత్ర స్థలంలో గురువారం జరిగిన వైసీపీ సమావేశంలో నేదురుమల్లి జనార్ధన్ రెడ్డికి బదులు వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేయడాన్ని చూస్తే జనార్ధన్ రెడ్డి అవసరం ఇప్పుడు లేదు కాబట్టి ఆయన పేరును మసకపరిచే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోందన్నారు. తన శకుని పాత్రతో నేదురు మల్లి కుటుంబం పై కట్టిన గ్రూపులను నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి గుర్తించాలన్నారు. **60** సంవత్సరాలుగా మూడున్నర ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీన పరుచుకుని అనుభవించిన భక్తవత్సల రెడ్డి తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నందుకు నిన్నటి సభలో ఎకరాకు రెండు ఎకరాలు చొప్పున భూములు ఇస్తామని చెప్పడం అతను కోల్పోయిన మూడు ఎకరాల భూమికి ఆరు ఎకరాలు స్వాధీన పరుచుకునే దిశగా ఆలోచనలు ఉన్నట్లు తెలుస్తోంది అన్నారు. ఇకపై కూటమి ప్రభుత్వంపై గాని, తమ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పై కానీ తప్పుడు విమర్శలు చేసేటప్పుడు జాగ్రత్త వహించాలన్నారు. అనంతరం కుంచం దయాకర్, తీపలపూడి రమణయ్య, తదితర దళిత నాయకుడు కూడా ఎమ్మెల్యే పై చేసిన విమర్శలను తిప్పుకొట్టారు. ఈ కార్యక్రమంలో పాపా రెడ్డి మనోజ్ కుమార్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, తిరుమూరు శ్రీనివాసులు రెడ్డి, జనసేన మండల అధ్యక్షులు రౌతు శివకుమార్ తదితర టిడిపి నేతలు పాల్గొన్నారు

## సింగపూర్‌లో చంద్రబాబుకు ఏం పని?

-మొదటిపేజీ తరువాయి

గత ఆరు త్రైమాసికాలుగా రూ.4,200 కోట్లు బకాయిపడ్డారు. ఏ మాత్రం బాధ్యత లేకుండా చంద్రబాబు, లోకేష్ వ్యవహరిస్తున్నారు. పేద విద్యార్థులు గొప్ప చదువులు చదవడం చంద్రబాబుకు ఇష్టం ఉండదు. వసతి దీవెన కింద ఇవ్వాల్సిన నిధులను కూడా ఇవ్వకుండా వేధిస్తున్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వం విద్యా రంగానికి వేల కోట్లు ఖర్చు చేసి సంస్కరణలు తెచ్చారు. కానీ చంద్రబాబు ప్రభుత్వం వాటిని సర్వనాశనం చేసింది. "ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎగ్గొట్టటానికి రకరకాల కొర్రీలు పెట్టారు. లోకల్, నాన్ లోకల్ అంటూ కొత్త కొర్రీలు పెట్టారు. చదువుల కోసం వేరే రాష్ట్రాలకు వెళ్తే నాన్‌లోకల్ అంటారా?. ఇంతకంటే దారుణం ఇంకేమైనా ఉంటుందా?. జులై 10 నాటికి విద్యాదీవెన, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారు" అంటూ శైలజానాథ్ దుయ్యబట్టారు.

## చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకు?

ఇంటర్నెట్ డెస్క్: ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం నిబంధనలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకు? అంటూ ప్రశ్నించారు. ఈ మేరకు ఆమె తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టారు. 'చంద్రబాబు గారు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్. ఆగస్ట్ 15న మహిళలకు ఉచిత బస్సు అంటున్నారు. ఉచిత బస్సు పథకం జిల్లాల వరకే పరిమితం చేస్తారట. చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకు?. రాష్ట్రం మొత్తం ఉచిత ప్రయాణం కల్పిస్తే మీకు జరిగే నష్టం ఏంటి?. రాష్ట్రంలో రోజుకు 16 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారని ఆర్టీసీ చెప్తుంది. ఒక జిల్లా నుంచి మరో జిల్లాకి వెళ్లడానికి ఉచితం ఎందుకు ఇవ్వరు?. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మాదిరిగా రాష్ట్రం మొత్తం ఉచితంగా ప్రయాణం కల్పించండి' అని డిమాండ్ చేశారు వైఎస్ షర్మిల.

## సారథ్యం పేరిట ఏపీ వ్యాప్తంగా జిల్లాల పర్యటన

**విజయవాడ:** ఈ నెల 27 నుంచి సారథ్యం పేరిట ఏపీ వ్యాప్తంగా జిల్లాల పర్యటన ప్రారంభిస్తున్నట్లు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. ఆగస్టు 13 వరకు మూడు విడతల్లో తొలిదశ పర్యటన చేపడుతున్నట్లు వెల్లడించారు. దీనికి సంబంధించిన ప్రచార సామగ్రిని విజయవాడలోని పార్టీ కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. ఆ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన కుంభకోణాల్లో బాధ్యులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. తీగ లాగితే డొంక కదిలినట్లుగా మద్యం కుంభకోణంలో ఒక్కొక్కరు బయటకు వస్తున్నారన్నారు. రాజధాని అమరావతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. రాజధాని నుంచి అన్ని ప్రాంతాలకు అనుసంధానం ఉండేలా రహదారులు, రైల్వే కనెక్టివిటీ పెంచేలా చర్యలు తీసుకుంటోందని చెప్పారు. జాతీయ రహదారుల నిర్మాణంలో భూసేకరణ కోసం రూ.30 వేల కోట్ల వరకు నిధులను కేంద్రం ప్రభుత్వం ఖర్చు చేయబోతోందన్నారు. ఇటీవల తన దిల్లీ పర్యటనలో పార్టీ సంస్థాగత అంశాలు, ఆలోచనలతోపాటు రాష్ట్రానికి మంజూరైన ప్రాజెక్టులు, ఇతర అభివృద్ధి కార్యక్రమాల గురించి కూడా కేంద్ర మంత్రులతో చర్చించినట్లు తెలిపారు. నరసాపురం ప్రాంతంలో అగ్రికామర్స్ హబ్ కోసం గతంలో రూ.వంద కోట్లు ఇచ్చినా అప్పటి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. మళ్లీ అగ్రికామర్స్ హబ్ పునః ప్రారంభించేందుకు ప్రయత్నిస్తామన్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమల్లోనూ సాంకేతికతను అందిపుచ్చుకునేలా ప్రోత్సహిస్తున్నామన్నారు.

## అందరిలో చైతన్యం నింపేలా...



-మొదటిపేజీ తరువాయి

దోహద పడుతుందని అన్నారు. పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతోందని, పేద కుటుంబాల సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. దీనిని విజయవంతం చేసేందుకు అత్యుత్తమ విధానాలను అన్ని చోట్లా అమలు చేసి చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు ఎక్కడున్నా... వారందరినీ ఈ కార్యక్రమంలో మమేకం చేయాలని నిర్దేశించారు. ప్రవాసాంధ్రులను కూడా భాగస్వామం చేసేందుకు ఏపీ ఎన్నార్టీ సొసైటీ సాయం తీసుకోవాలని చెప్పారు. అలాగే కార్పొరేట్ సంస్థలు దీనికి కలిసి వచ్చేలా చూడటంతో పాటు వారితో సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత జిల్లాల కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఆ ప్రాంతానికే చెందిన ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని సూచించారు. ఒకవేళ స్థానికంగా మార్గదర్శులు లేకపోతే అప్పుడు స్థానికేతరులను అనుసంధానం చేయాలని నిర్దేశించారు. పీ4 కార్యక్రమంలో భాగస్వామి అయ్యేందుకు రాష్ట్రస్థాయిలో దాతలు ముందుకు వస్తే వారిచ్చే నిధుల కోసం కామన్ ఫండ్ ఏర్పాటు చేయాలని, దాని ద్వారా బంగారు కుటుంబాలకు సాయం అందించవచ్చని సీఎం స్పష్టం చేశారు. బంగారు కుటుంబాల అత్యంత ప్రాధాన్యతలపై చేపట్టిన సర్వేను ఆగస్ట్ 10లోగా పూర్తి చేయాలి. మార్గదర్శులు అందించే ఆర్థిక, ఆర్థికేతర సాయంపై ఫీడ్ బ్యాక్ తీసుకోవాలి. ప్రతీ మార్గదర్శికి అధికారులు నమ్మకాన్ని కలిగించాలి. గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో బంగారు కుటుంబాలు, మార్గదర్శుల వివరాలు సరిగ్గా నమోదు చేసినప్పుడే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుంది. పీ4 నిర్వాహకులు, బంగారు కుటుంబాలకు ఆన్‌లైన్ ద్వారా అవగాహన కల్పించాలి.' అని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. ఆగస్ట్ 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను 'మార్గదర్శులు' దత్తత తీసుకునేలా చూడాలని మరోసారి అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోగా, 57,503 మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారని...మొత్తం లక్ష్యం నెరవేరాలంటే మరో 2 లక్షల మంది మార్గదర్శుల అవసరం ఉందని అధికారులు సీఎంకు వివరించారు. పల్నాడు జిల్లా నుంచి అత్యధికంగా బంగారు కుటుంబాల దత్తత జరిగిందని..విశాఖపట్నం జిల్లా ఈ విషయంలో చివరిన ఉందని వెల్లడించారు. దత్తత తీసుకున్న కుటుంబాలకు ఆటోమేటెడ్ మెసేజ్ రూపంలో సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తున్నామని చెప్పారు. సోషల్ మీడియా, ఇతర ప్లాట్‌ఫామ్‌ల ద్వారా పీ4 కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తలపెట్టిన డిజిటల్ ప్రమోషన్ కార్యకలాపాల గురించి అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

3 విధానాల్లో జీరో పావర్టీ పీ4 అమలు:

3 విధానాల్లో జీరో పావర్టీ పీ4ను అమలు జరుగుతోంది. బంగారు కుటుంబాన్ని మార్గదర్శి దత్తత తీసుకోవడం, వారికి ఆర్థికేతర సాయాన్ని అందించటం మొదటి విధానం. దీనికి కాలపరిమితి అంటూ ఏమీ ఉండదు. రెండో విధానంలో 'ఫండ్ ఏ నీడ్', దీని కింద ఎవరికైతే ఆర్థిక అవసరాలు ఉంటాయో వారికి నగదు సాయం అందించేలా కార్యాచరణ రూపొందించారు. అయితే దీనికి కాలపరిమితి ఉంటుంది. మూడో విధానంలో గ్రామాలను, మండలాలను దత్తత తీసుకోవడం...ఒక ప్రాంతంలో, ఒక ఊరిలో కమ్యూనిటీ అవసరాలు తీర్చడం, అక్కడ వివిధ అభివద్ధి%-%సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించేలా తీర్చిదిద్దారు. కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యతని దష్టిలో పెట్టుకుని ప్రత్యేకించి ఈ మూడో విధానం అమలు చేయాలని నిర్ణయించారు. మరోవైపు...పీ4కి భాగస్వాములుగా వ్యవహరిస్తున్న కేపీఎంజీ, మిలాప్, తమ్మడ, భవ్య, భార్గో, ప్రాజెక్ట్ డీప్ సంస్థలు మరింత కీలకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఒక బంగారు కుటుంబానికి అవసరమైతే ఒకరికి మించి మార్గదర్శులు సాయం అందించేలా చూడాలన్నారు.

తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# నూతన ఖో ఖో క్రీడా మైదానం నిర్మాణం

## వ్యాయామ ఉపాధ్యాయులు ముజీర్ రూ 15000 వితరణ

## ప్రారంభించిన డిప్యూటీ డిఇఓ వెంకటేశ్వర నాయక్

**ఇందుకూరుపేట స్వర్ణ సాగరం జూలై 25**

, మండలంలోని నరసాపురంలో యం వి ఆర్ ఆర్ ఉన్నత పాఠశాలలో 15000/లు తో నూతన ఖో ఖో క్రీడా మైదానంను నెల్లూరు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారియస్ వెంకటేశ్వర నాయక్ శుక్రవారం ముఖ్య అతిథులుగా విచ్చేసి పాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయులు ముజీర్ వితరణతో రూ15000/లు వెచ్చించి అందంగా రూపుదిద్దిన ఖో ఖో క్రీడా మైదానంను ప్రారంభించారు. 6వ తరగతి విద్యార్థులను పరిచయం చేసుకొని వారి క్రీడను తిలకించి విద్యార్థులను అభినందనలు తెలిపారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు మంచి క్రీడా నైపుణ్యం నేర్పించి వారి భవిష్యత్ కు బాటలు వేస్తూ వారి నైపుణ్యం ను వెలికితీస్తూ సొంతం డబ్బులతో క్రీడా ప్రాంగణంను ఏర్పాటు చేసినందుకుముజీర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. నాగేశ్వరరావు వ్యాయామ ఉపాధ్యాయులు ముజీర్ పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు, విద్యార్థినిలు పాల్గొన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు ముజీర్ ఎక్కడ పనిచేసిన ఆయా పాఠశాలలకు క్రీడల్లో గుర్తింపు తేవడం సేవా కార్యక్రమాలలో ప్రథమ వరుసలో ఉండడాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు ఉపాధ్యాయులు హర్షిస్తున్నారు



# కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో చేప పిల్లల నర్సరీపై శిక్షణ



**నెల్లూరు స్వర్ణ సాగరం జూలై 25**

మత్స్యఅభివృద్ధి బోర్డు (NFDB) వారి సౌజన్యం తో "చేప పిల్లల నర్సరీ చెరువులలో మేత సంకలితాల ప్రాముఖ్యత పై ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో రైతుల కొరకు ముగ్గురు విషయ నిపుణులతో సమాచారాన్ని రైతులకు క్లుప్తంగా వివరించడం జరిగింది. మొదటగా కార్యక్రమం లో భాగంగా డాక్టర్ యోగా నరసింహ నాయుడు,ముఖ్య కార్యనిర్వాహక అధికారి" ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాలలో నీ ACIC- ASIIC మరియు హరి సాదు రైతులు తమ సందేశాలలో ఎవరైనా కూడా కొత్తగా ఏదైనా ఆవిష్కరణ కనుగున్నటైతే ఇంకూబేషన్ సెంటర్ ఇన్నోవేషన్ ఫండ్ అనేది సపోర్ట్ చేస్తుంది అని తెలియజేశారు. అదే విధంగా రైతులకు RAS సిస్టమ్ పద్ధతి ద్వారా చేపలను పెంపకం చేయడం ద్వారా నీళ్లను చాలా వరకు ఆదాయం చేసుకోవచ్చు అని తెలియజేశారు.అలాగే రెండవ భాగము లో మిస్టర్ సూరజ్ మండల్ గారు మరియు డాక్టర్ ఎస్ లోకేష్ బాబు రైతులకు చేపల పెంపకంలో ఎదురవుతున్న ప్రధాన సమస్యల గురించి ఒక సమూహ చర్చా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో ప్రధానంగా రైతులు నిలవలేపిన సమస్యలు వచ్చి ,చేప మరియు రొయ్యల పెంపకం కొరకు బీమాను కల్పించాలి ,అలాగే చేపలకు మరియు రొయ్యల పెంపకంనకు కనీసం మద్దతు ధరను ప్రభుత్వం నిర్ధారించాలి అని కోరారు. అదే విధంగా రైతులు అందరూ ఒక గ్రూపు గా ఏర్పడి వారి సమస్యలకు కలిసిగట్టుగా పరిష్కారాలను పొందాలని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేయడం జరిగింది.

# అంబరాన్ని అంటిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రామాంజులు నాయుడు పుట్టినరోజు



**స్వర్ణ సాగరం కె వి బి పురం:**

కెవిబి పురం మండలం సాయిబాబా గుడివద్ద పేద, బడుగు ,బలహీన వర్గాల, ఆశాజ్యోతి అనునిత్యం ప్రజా సమస్యలు తీర్చి తెలుగుదేశం పార్టీకి అండగా ఉన్నటువంటి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ మంత్రివర్యులు బొజ్జల గోపాలకృష్ణ రెడ్డికి, అత్యంత ప్రీతి పాత్రులు మండలంలో తెలుగుదేశం పార్టీకి అను అనునిత్యం అందుబాటులో ఉండి, కార్యకర్తల కుటుంబాల కోసం అహర్నిశలు ,కష్టపడే వ్యక్తి రామాంజులు నాయుడు పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి సాయ బాబా గుడి వద్ద పూజ చేసి టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా రైతు కమిటీ అధ్యక్షులు కనపర్తి. గోపినాథ్ రెడ్డి.జనసేన పార్టీ మండల అధ్యక్షులు వి.థామస్ సత్యవేడు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధయక్షుడు వి. సాదు పార్లమెంట్ యువత కార్యదర్శి సురేష్ రెడ్డి జనసేన కార్యదర్శి సతీష్,విజయ్ కుమార్,పాపయ్య,బాలాజీ, నాదముని,విజయ్,రాజేష్, వెంకటేశ్ ,చంద్ర నాయుడు, ప్రశాంత్ ,విమల్ స్టాలిన్, నాగరాజు, రమేశ్ బాబ్జి ,మాధవ్ రెడ్డి కొండా రెడి ఎంపీపీ మణి బాలాజి వెంకట్ రెడ్డి రామరాజ పావని, ముకేశ్, అక్కిల్,చంద్ర,ముని కృష్ణ,మనోహర్,సింసన్ మండలంలోని తెలుగుదేశం,జనసేన,బీజేపీ నాయకులు కార్యకర్తలు అన్న అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్





## - కాన్సుల్ జనరల్ సమక్షంలో 'ఆక్స్ ఎయిర్' పరిశ్రమతో ఎంఓయు



**శ్రీసిటీ,స్వర్ణ సాగరం జూలై 25, 2025:**

ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ శ్రీమతి సిలై జాకి, తమ అధికారుల బృందంతో కలిసి శుక్రవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) ఆర్.శివశంకర్ వారికి సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రగతి, ప్రత్యేకతలపై సమగ్ర ప్రదర్శన ఇచ్చారు. వ్యూహాత్మక స్థానం, వివిధ రంగాల పరిశ్రమలు, సామాజిక మౌళిక సదుపాయాలు, శ్రీసిటీలో పరిశ్రమల ఏర్పాటు వలన ఒనగూరే నిర్దిష్ట ప్రయోజనాలను వివరించారు.కాన్సుల్ జనరల్ తో చర్చల సందర్భంగా పారిశ్రామిక అభివృద్ధి గురించి వివరించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, 31 దేశాలకు చెందిన 240 కి పైగా పరిశ్రమలు ఇక్కడ స్థాపించాయన్నారు. విభిన్న రంగాలలో పెట్టుబడి అవకాశాల కోసం అన్వేషిస్తున్న కంపెనీలకు శ్రీసిటీ అత్యంత విలువైన పెట్టుబడి గమ్యస్థానంగా మారిందన్న ఆయన, శ్రీసిటీలోని వెంచర్ ఆటోమోటివ్ ఇండియా పరిశ్రమ (ఆస్ట్రేలియా ఉమ్మడి భాగస్వామ్య కంపెనీ) ఉనికి ఇందుకు రుజువుగా పేర్కొన్నారు. ప్రపంచ శ్రేణి మెట్రో రైళ్లను తయారు చేసే శ్రీసిటీలోని ఆల్‌స్టామ్ కంపెనీ , మొట్టమొదటి పూర్తిస్థాయి ఆటోమేటెడ్ మెట్రో రైళ్లను సిడ్నీ మెట్రోకు సరఫరా చేయడం భారతదేశం–ఆస్ట్రేలియా పారిశ్రామిక సహకారంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా అభివర్ణించారు. ఈ సందర్శన ఆస్ట్రేలియాకు చెందిన మరిన్ని పెట్టుబడులు శ్రీసిటీకి రావడానికి మార్గం సుగమం చేస్తుందని డాక్టర్ సన్నారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

శ్రీసిటీ వ్యాపారానుకూల వాతావరణం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కాన్సుల్ జనరల్, భారతదేశంలో తాను పర్యటించిన అత్యుత్తమ వ్యాపార కేంద్రాల్లో శ్రీసిటీ ఒకటిగా ప్రశంసించారు. ప్రపంచ తయారీ అవసరాలకు ధీటుగా ఉత్తమ ప్రణాళిక, ఆవిష్కరణ, వ్యాపార అవకాశాలు కలిగిన పారిశ్రామిక కేంద్రం శ్రీసిటీగా ట్రేడ్ %ు% ఇన్వెస్ట్మెంట్ కమీషనర్ నాథన్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

ఇంకా ఈ పర్యటనలో భాగంగా కాన్సుల్ జనరల్ శ్రీసిటీ పరిసరాలను వీక్షించడంతో పాటు వెంచర్ పరిశ్రమను సందర్శించి ఉత్పత్తుల తీరును పరిశీలించారు. శ్రీసిటీ కీలక భూమికగా ఇరుదేశాల ద్వైపాక్షిక ఆర్థిక, పారిశ్రామిక భాగస్వామ్యాలను బలోపేతం చేయడానికి ఈ సందర్శన ప్రభావితం చేస్తుంది.

**ఆక్స్ ఎయిర్ పరిశ్రమతో ఎంఓయు..**

ఈ పర్యటనలో కీలకాంశంగా, కాన్సుల్ జనరల్ సమక్షంలో శ్రీసిటీలో పరిశ్రమ ఏర్పాటుకు ఆస్ట్రేలియాకు చెందిన ఇంజనీరింగ్ సంస్థ ఆక్స్ ఎయిర్ ప్రెజర్ వెసెల్స్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు శ్రీసిటీ అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నాయి. పారిశ్రామిక అవసరాలకు ఉపయోగపడే వివిధ గ్యాస్ లను నిల్వ చేసే అధిక పీడన ట్యాంకులను ఈ కంపెనీ తయారు చేస్తుంది.

# 850 గృహాలకు "చెత్త బుట్టలు"పంపిణీ



## పారిశుద్ధ్యంలో ఆదర్శంగా నిలిచిన నరుకూరు గ్రామపంచాయతీ

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూలై 25**

రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని నరుకూరు గ్రా పంచాయతీలో 850 గృహాలకు చెత్త బుట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరుకూరు పంచాయతీ బాధ్యులు అన్నం శ్రీనివాసులు మాట్లాడుతూ తమ గ్రామం పారిశుభ్రత విషయంలో ఆదర్శంగా ఉండాలన్న ఉద్దేశంతో పంచాయితీ ద్వారా చెత్తను ఎక్కడంటే అక్కడ పడేయకుండా చెత్తబుట్టల ద్వారా జాగ్రత్త చేసి పంచాయతీ నిర్దేశించిన కుండీలలో వేసేందుకు వీలుగా గ్రామం మొత్తం 850 కుటుంబాలకు చెత్త బుట్టలు అందించినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని గృహిణులు అర్థం చేసుకొని చెత్తను చెత్తబుట్టలలో ఉంచి పంచాయితీకి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అన్నం శారద ఎంపీటీసీ కోణతం రఘుబాబు గ్రామ కార్యదర్శి పి ప్రవళిక

మాజీ ఎంపీటీసీ పాకం వెంకయ్య టిడిపి నేతలు అరికాటి వెంకటేశ్వర్లు గ్రామ వార్డు సభ్యులు నక్క సూరిబాబు గ్రామ శ్రేయోభిలాషి సుమంత్ రెడ్డి ఏజయ్ కుమార్ సాదేపల్లి రమణయ్య సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# చిన్న చెరుకూరు జడ్పీ హైస్కూల్లో ఫ్రైడే డ్రైడే పై విద్యార్థులకు అవగాహన



## కోడూరు పీ హెచ్ సి ఆధ్వర్యంలో డెంగ్యూ మాసోత్సవాలు

**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూలై 25**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తలపెట్టిన డెంగ్యూ మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం మండలంలోని చిన్న చెరుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోడూరు ప్రైమరీ ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రధానంగా విద్యార్థులకు అవగాహన కలిగించే క్రమంలో ఆరోగ్య సంరక్షణ అంశంపై జాగ్రత్తలు పాటించే క్రమం లో 'ఎన్ వి బి డి సి పి' గురించి ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పి.హెచ్.సి బాధ్యులు మాట్లాడుతూ డెంగ్యూ విష జ్వరం పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆరోగ్య సూత్రాలు పాటించాలని డ్రైడే ఫ్రైడే ప్రాధాన్యతను విపులంగా వివరించారు ఆరోగ్య సిబ్బంది సూచనలను విద్యార్థులు జాగ్రత్తగా గమనించడం జరిగింది ఈ అవగాహన కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సుధాకర్ రెడ్డి సిహెచ్ఓ రమేష్ హెచ్ ఈ ఓమర్ ఎం పి హెచ్ ఎస్ సతీష్ ఎంఎల్ హెచ్పి ఎం పి హెచ్ ఎ జయరామరాజు ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్" క్రీడలకు ఎంపికైన విద్యార్థి కుశల్ కుమార్

## చేన్న పల్లిపాలెం గ్రామానికి గుర్తింపు తెచ్చిన7 వ తరగతి నవోదయ విద్యార్థి



**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం జూలై 25**

మండలంలోని కోడూరు పంచాయతీ చెన్నపల్లిపాలెం గ్రామానికి చెందిన తేలిమేటి సునీల్ కుమార్ కుమారుడు కుశల్ కుమార్ కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో 7వ తరగతి చదువుతున్నారు. నెల్లూరు జిల్లా క్రీడా పోటీ లలో భాగంగా ఏ విభాగం 14 సంవత్సరాల లోపు గల కుశల్ కుమార్ టెన్నిస్లో సత్తా చాటి ఏకంగా రాష్ట్రస్థాయి టెన్నిస్ క్రీడలకు ఎంపిక చేశారుకుశల కుమార్ ఎంపిక పట్ల స్థానిక గ్రామస్తులు బంధుమిత్రులుఉపాధ్యాయులుఅభిమానులుహర్షం వ్యక్తం చేస్తున్నారు

# నారా రోహిత్ జన్మదిన సందర్భంగా పంచామృత అభిషేకం

**కాణిపాకం, జులై 25 స్వర్ణ సాగరం**



నారా రోహిత్ జన్మదిన వేడుకలు. కాణిపాకం శుక్రవారం నారా రోహిత్ జన్మదిన సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ సూచనలతో చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తినాయుడు కుమారుడు నారా రోహిత్ జన్మదిన సందర్భంగా కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో స్వామివారికి ప్రత్యేక పంచామృతం అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని స్వామివారిని వేడుకున్నట్టు మద్దిపట్లపల్లి నాగేశ్వర చౌదరి తెలిపారు, ఈ కార్యక్రమంలో ఢిల్లీ నాయుడు, శేషాద్రి నాయుడు, నవీన్ కుమార్ ,యశ్వంత్, చందు, మణికంఠ, తదితరులు స్వామివారి సేవలో పాల్గొని, నారా రోహిత్ కీ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# పెంచలకోన క్షేత్రం నందు శ్రీ ఆదిలక్ష్మి అమ్మవారి కి ప్రత్యేక అభిషేకం







స్వర్ణ సాగరం - వెంకటగిరి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, రాపూరు మండలం, పెంచలకోన క్షేత్రం నందు మొదటి శ్రావణ శుక్రవారం సందర్భంగా ఉదయం గం.4.00 శ్రీ ఆదిలక్ష్మి అమ్మ వారికి అభిషేకం మరియు సాయంత్రం గం.6.00. లకు ప్రాకారోత్సవం,సామూహిక కుంకుమార్చన ఆలయ ప్రధానార్చకులు,వేదపండితుల మంత్రోచ్ఛరణలతో మంగళ వాయిద్య నడుమ అత్యంత వైభవంగా నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో పో రెడ్డి శ్రీనివాసలు రెడ్డి, ఉప కమిషనర్ మరియు కార్యదర్శి పాల్గొన్నారు

# నష్టపోయిన మా భూములకు పరిహారం ఇప్పించి న్యాయం చేయండి



గూడూరు శాసనసభ్యులు,జిల్లా కలెక్టరు చొరవ చూపాలని రైతులు వేడుకోలు

కోట స్వర్ణసాగరం జులై 25

కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాలెం వద్ద సాగరమాల జాతీయ రహదారి పనులను పలువురు రైతులు అడ్డుకుని నష్టపరిహారం ఇప్పించాలని నిరసన తెలియజేశారు.సాగరమాల జాతీయ రహదారి నిర్మాణం కొరకు ఉత్సాహంగా భూములు సేకరించిన అధికారులు రైతులకు నష్ట పరిహారం అందించడంలో కాలయాపన ఎందుకని ప్రశ్నించారు.మేము గత ఏడు నెలలుగా నష్టపరిహారం కోసం గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా మాపై దయ చూపడం లేదని వారు అన్నారు. భూరికార్డుల్లో తప్పులు ఉంటే సరిచేసి పేదలకు న్యాయం చేయాల్సిన బాధ్యత అధికారులదే అని అన్నారు. నిరుపేద రైతులమైన మాపై ఎందుకు ఇంత చులకన భావం అని వారి ఆవేదన వ్యక్తం చేశారు.గూడూరు శాసనసభ్యులు సునీల్ కుమార్, తిరుపతిజిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని నిరుపేద దళిత రైతులకు పరిహారం ఇప్పించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# గణనాథుని సేవలో ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి. శివప్రసాద్



కాణిపాకం జులై 25 స్వర్ణ సాగరం

గణనాథుని సేవలో ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండి శివప్రసాద్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ కార్పొరేషన్ ఎం.డి శివప్రసాద్ , ఐఎఫ్ఎస్సి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేష వస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఏఈఓ ధనుంజయ, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, జిల్లా హౌసింగ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏఎంసి చైర్మన్ పానుగోటి విశ్వనాథం కు శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసిన మండలం నాయకులు



స్వర్ణ సాగరం - వెంకటగిరి

తిరుపతి జిల్లా వెంకటగిరి లో ఏఎంసి చైర్మన్ నూతన బాధ్యతలు స్వీకరించిన పానుగోటి విశ్వనాథంకు నేడు వెంకటగిరి మండల పరిధిలోని చిన్నన్నపేట నందు నేడు మండల రూరల్ టిడిపి పార్టీ అధ్యక్షులు పప్పు చంద్రమౌళి రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి అభినందన సభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగ వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు జర్నీ రమణయ్య శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల మధ్య జన సందోహంలో కేక్ కట్ చేసి ఆనందోత్సవాల్లో పాల్గొన్నారు

# ఎస్సీ బీసీ హాస్టల్ ను తనిఖీ చేసిన డాక్టర్ విజయ చందర్



స్వర్ణసాగరం బైరెడ్డిపల్లి జూలై 25:-

చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం బైరెడ్డిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గారు డాక్టర్ విజయ చందర్ %హాజ% మరియు,%దీజ% హాస్టల్ తనిఖీ చేసి వంటగది ,నీటి సౌకర్యము, పరిసరాలు శుభ్రత ,నీటి ట్యాంకులు శుభ్రత బాత్రూంలు స్టోర్ రూమ్ మొదలగునవి తనిఖీ చేసి తగిన సలహాలు ఇవ్వడం జరిగినదిఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ సావిత్రి, వార్డెన్లు జై కుమార్ మురళి ఏఎన్ఎం లక్ష్మి ,హాస్టల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందచేసిన చిర్రి బాలరాజు



పోలవరం స్వర్ణ సాగరం

పోలవరం నియోజకవర్గంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీపేద ప్రజల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమైన పథకం సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) ద్వారా, మానవతా దృక్కోణంతో సహాయం అందిస్తున్నామని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేర్కొన్నారు,ఈ రోజు బర్రింకలపాడు లోని క్యాంపు కార్యాలయంలో ఆయన చేతుల మీదుగా కొయ్యలగూడెం మండలానికి చెందిన లబ్ధిదారులు,కొనకల్ల వెంకటేశ్వర్లు,చుక్కల శ్యాం సుధాకర్,పటాన్ ఫాతి మునిషా బేగం, కి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రత కోసం తగిన చర్యలు తీసుకుంటోంది, ముఖ్యమంత్రి నాయకత్వంలో పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు సీఎంఆర్ఎఫ్ పథకం ఒక అమూల్యమైన ఆశాజ్యోతి, అవసరమైతే ఎవరి వైద్యం కోసం అయినా మన ప్రభుత్వం అండగా ఉంటుంది,మా నియోజకవర్గంలోని ప్రతి పౌరుడికి ఇది అందుబాటులో ఉండేలా నిరంతరం కృషి చేస్తున్నాం అని తెలిపారు,ఇందులో పాల్గొన్న లబ్ధిదారులు తమ అభినందనలు తెలియజేస్తూ, ఈ సహాయం తమకు అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగపడిందని తెలిపారు.

# జీలుగుమిల్లిలో ఉచిత మెడికల్ క్యాంప్, కుట్టుమిషన్ల పంపిణీ లో పాల్గొన్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జీలుగుమిల్లి స్వర్ణ సాగరం

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గంలోని జీలుగుమిల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం, కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది,ఈ కార్యక్రమాని కి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు,ఈ కార్యక్రమం ప్రారంభంలో గ్రామంలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు, అనంతరం మమతా హాస్పిటల్ వైద్య బృందం వారు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ద్వారా గ్రామస్థులకు ఉచిత వైద్య సేవలు తో పాటు రక్తపరీక్షలు చేసి మందులు అందించారు,మహిళల ఆత్మనిర్భరత దృష్ట్యా మిషన్ హెూప్స్ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ చేయడం విశేషమని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు,ఆ సంస్థ ప్రతినిధి జాషువా చేస్తున్న సేవలను ప్రశంసించారు,సేవా కార్యక్రమాల్లో ముందుండే అంబేద్కర్ యూత్ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఇటువంటి మెడికల్ క్యాంపులు నిర్వహించి, ప్రజలకు ఆరోగ్య పరిరక్షణ అందించడమే మా లక్ష్యం,మమతా హాస్పిటల్, మిషన్ హెూప్ సంస్థలు చేస్తున్న సేవా కార్యక్రమాలకు ప్రభుత్వం తరపున మా సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు,ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనకు రవికుమార్, జీలుగుమిల్లి మండల జనసేన అధ్యక్షుడు పసుపులేటి రాము, నేతలు చిర్రి శ్రీనివాస్, పూనెం ఆదిత్య, కూరం వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బంగారుపాళ్యం మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా ఆర్ కామరాజు

బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.జూలై 25



చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల వైఎస్సార్ పార్టీ మండల ఉపాధ్యక్షులుగా బంగారుపాళ్యం మండలానికి చెందిన ఆర్. కామరాజుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల జారీ చేసింది ప్రస్తుతం కామరాజు బంగారుపాళ్యం మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. పార్టీలో చురుగ్గా పాల్గొంటూ గత కొన్ని సంవత్సరాలుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆయన చేస్తున్న సేవలు గుర్తించి శుక్రవారం బంగారుపాళ్యం మండల ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడం పట్ల కామరాజు హర్షం వ్యక్తం చేశారు.కామరాజు మండల ప్రజలకు చేదోడువాదోడుగా ఉంటూ ప్రజలకు మరింత మేలు చేసే దిశగా చొరవ చూపుతానని 2029 లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేయడమే తన లక్ష్యమని పత్రిక ముఖంగా శుక్రవారం తెలియజేశారు.తన పదవికి సహకరించిన మాజీ మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉమ్మడి జిల్లా పార్టీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి, పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్, మాజీ జడ్పీ చైర్మన్ ఎంబి కుమార్ రాజా, మాజీ ఎమ్మెల్యే లలిత కుమారి, మండల పార్టీ అధ్యక్షులు పాలేరు రామచంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష్ రెడ్డి, బంగారుపాళ్యం మాజీ సర్పంచ్ ఎంబి కృష్ణమూర్తి, తదితర ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు

# పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన వంగలపూడి అనిత కి స్వాగతం పలికిన మడకం లక్ష్మి



పోలవరం స్వర్ణ సాగరం

పోలవరం పట్టణంలో కూటమి ప్రభుత్వం నిర్మించిన పోలీస్ స్టేషన్ ప్రారంబొత్సవం సందర్భంగా. రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత. పోలవరం రావటం తో స్థానిక టీడీపీ మహిళనేతలైన మడకం లక్ష్మి, తదితరులు స్వాగతం పలుకుతూ పోలవరం నియోజకవర్గం లో జరుగు తున్న వివిధ సమస్యలు వివరంగా తెలియచేయటం జరిగింది.

# బ్రెయిన్ విలువ తెలిపే వరల్డ్ బ్రేయిన్ డే నిర్వహించిన అమర హాస్పిటల్

రేణిగుంట స్వర్ణ సాగరం జూలై 25



అమర హాస్పిటల్ నందు వరల్డ్ బ్రెయిన్ డే అవగాహన దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించుటకై మరియు అమర హాస్పిటల్ నందు లభ్యమవుతున్న అత్యాధునిక న్యూరో సమస్యల సంబంధిత ఆధునికపరికరాలు మరియు అపార అనుభవం కలిగిన వైద్యులు తమ తమ అభిప్రాయాలను తెలుపడం కొరకై కార్యక్రమం నిర్వహించడమైనది. వరల్డ్ బ్రెయిన్ డే జూలై 2025 సందర్భంగా మన అందరికీ మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అనువైన విధానాన్ని మరియు పద్ధతులను తెలియచేసారు. ఆరోగ్యాన్ని మనం విపులంగా అర్థం చేసుకోవడానికి ఫిజికల్ హెల్త్, మెంటల్ హెల్త్ కాపాడుకోవడానికి మనందరం రోజువారి క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం మరియు మనసుకు నచ్చిన పనిని ఉదాహరణకు యోగా, వాకింగ్, ఎక్సర్సైజ్ చేయడం మంచిది వర్క్ ప్లేస్ లో స్ట్రెస్ ని తగ్గించుకునేలా ఉండడం దానిని బర్నౌట్ అంటారు. ఆ బారిన పడే వారైతే కౌన్సిలింగ్ చేయించుకోవడం అవసరం వీటితో పాటు బ్యాలెన్స్ డైట్ అనగా ప్రోటీన్, కార్బోహైడ్రేట్, ఫ్యాట్, విటమిన్స్ సరైన మోతాదులో తీసుకోవడం మరియు ఎనిమిది నుంచి తొమ్మిది గంటల వరకు నిద్రపోవడం ఫోన్ యూసేజ్ ని తగ్గించగలగడం, ఆల్కహాలిజం, సిగరెట్ మరియు ఇతర వ్యసనాలను అదుపులో పెట్టుకోవడం దృఢమైన సామాజిక సంబంధాన్ని పెంపొందించుకోవడం. ఈ కార్యక్రమంలో అమర హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ ప్రసాద్ గౌరనేని, డాక్టర్ గౌరనేని రమాదేవి వీరితో పాటు సి ఓ ఓ భాగ్యలక్ష్మి, శ్రీధర్, న్యూరాలజీ హెచ్ ఓ డి, వైద్యులు డాక్టర్ వి కే ఆనంద్, డాక్టర్ యశ్వంత్ సందీప్, డాక్టర్ విజయేందర్ రెడ్డి, డాక్టర్ అనిల్ బాబు పేరూరు మరియు ఇతర క్రిటికల్ కేర్ సిబ్బంది, చీఫ్ గెస్ట్ లు డాక్టర్ వి బాలకృష్ణ నాయక్ డిఎం అండ్ హెచ్ ఓ, ఎం రాధాకృష్ణ జాయింట్ డైరెక్టర్ ఈఎస్ఐసి , శ్రీనివాసన్ డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ రేణిగుంట, డాక్టర్ ఆర్ ఆర్ రెడ్డి ఐఎంఏ ప్రెసిడెంట్ మిస్టర్ మురళీమోహన్, ఆర్టీవో ఆఫీసర్ పాల్గొన్నారు.

# అనుమతి లేకుండానే విద్యార్థుల తరలింపు - గ్రామస్తుల ఆగ్రహం,

స్వర్ణ సాగరం- కే వి బి పురం,

కే వి బి పురం మండలం సూరమాల పంచాయితీ లోని అనంతపద్మావతిపురం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 14 మంది విద్యార్థుల్లో 8 మంది పిల్లలను యజమాని కమిటీ గ్రామస్తులు అనుమతి లేకుండా గుంటిపేడు పంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలకు తరలించడం గ్రామంలో తీవ్ర ఆందోళనకు దారితీసింది. ఈ విషయం నీ ప్రాథమిక పాఠశాల చైర్మన్ శేఖర్, వైస్ చైర్మన్ హరిత మీడియాకు వెల్లడించారు. అనంతపద్మావతి పురం ప్రాథమిక పాఠశాల నుండి గుంటిపేడు ప్రాథమిక పాఠశాల దూరం సుమారు 4 కిలోమీటర్లు ఉండటంతో తల్లిదండ్రులు పిల్లలను పంపించేందుకు భయపడుతున్నారు. మార్గమధ్యలో చెరువులు, బావులు ఉండడం వల్ల ప్రమాదాలపై ఆందోళనకు గురవుతున్నారు. గ్రామస్థులు చాలా మంది కూలీ పని చేసేవారు కావడంతో ప్రైవేట్ పాఠశాలలవైపు మొగ్గు చూపలేని పరిస్థితి ఏర్పడిందని చెప్పారు.

పిల్లల పేర్లను డ్రాప్ బాక్స్‌లో నమోదు చేయాల్సిందిగా గుంటిపేడు ప్రాథమిక పాఠశాల హెచ్ఎం సతీష్ సార్ కు తల్లిదండ్రులు వినతి చేసినా, ఆయన నుంచి సరైన స్పందన రాకపోవడంతో గ్రామస్తులు ఆయనను నిలదీశారు. చివరికి అనంతపద్మావతిపురం ప్రాథమిక పాఠశాల గదిలో ఆయనను తాళం వేసి ముట్టించారు. పై అధికారి ఎంఈఓ లక్ష్మీపతికి ఫోన్ ద్వారా సమాచారం అందించినా, ఆయన స్పందించకపోవడంతో గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ పరిణామాల నేపథ్యంలో గ్రామస్తులు గుంటిపేడు సర్పంచ్ మురళి ఫోన్ చేయగా,స్పందించి మురళి పంచాయతీ కార్యదర్శి ఆనందబాబు కలసి అక్కడికి చేరుకొని గ్రామస్థులతో చర్చించి తాళాన్ని తీసేలా చేశారు. రేపు సర్పంచ్, సెక్రటరీ సమక్షంలో మళ్లీ సమావేశం నిర్వహించి, ఎంఈఓను సంప్రదించి, పిల్లల పేర్లను డ్రాప్ బాక్స్‌లో నమోదు చేసి తుది నిర్ణయం తీసుకోవాలని గ్రామస్తులు తీర్మానించారు.ఈ సంఘటనలో చైర్మన్ శేఖర్, వైస్ చైర్మన్ హరిత, సర్పంచ్ మురళి, పంచాయతీ కార్యదర్శి ఆనందబాబు తదితరులు పాల్గొన్నారు.



# వైకాపా రీజినల్ కో ఆర్డినేటర్ కారుమూరు కలిసిన కామిరెడ్డి



పెళ్లకూరు స్వర్ణ సాగరం, జూలై25.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్ గా నియమితులైన కారుమూరు వెంకట నాగేశ్వరరావు మొదటి సారిగా నెల్లూరు జిల్లా వైసీపీ కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా శుక్రవారం శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి ఆత్మీయంగా సన్మానించిన మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ కిలివేటి సంజీవయ్య. అనంతరం పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావుతో కలిసి ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలతో మాజీ మంత్రి, వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి నివాసానికి చేరుకొని కుమార్తె కాకాణి పూజితమ్మతో మాట్లాడారు. అనంతరం పార్టీ జిల్లా కార్యాలయానికి చేరుకుని నెల్లూరు జిల్లా జడ్పీ చైర్పర్సన్, ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ సమన్వయకర్తలు, పార్టీ రాష్ట్ర మరియు జిల్లా నాయకులతో కలిసి విలేకరుల సమావేశ నిర్వహించిన పార్టీ రీజినల్ కో-ఆర్డినేటర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావుతో కలిసి పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సీపీ సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, పార్టీ క్రిస్టియన్ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు భావన్ అనుదీప్, వివేక్ మొదలియార్ ఉన్నారు.

# అప్పుల తెలంగాణను ఆర్థిక పరిపుష్టికి కృషి





## పదేళ్ళ పాలనలో రేషన్ కార్డులు ఇవ్వలే
## కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం సుభిక్షం
## సేవ చేసే అవకాశం ప్రజలిచ్చారు
## నియోజకవర్గ అభివృద్ధికి 500 కోట్లు
## ప్రభుత్వవిప్,ఎమ్మెల్యే రాంచందర్ నాయక్

స్వర్ణ సాగరం డోర్నకల్ జులై 25 :

రాష్ట్రాన్ని పదేండ్లు పాలించిన కెసిఆర్ అర్హులైన లబ్ధిదారులకు ఒక్క రేషన్ కార్డు అందించలేదని ప్రభుత్వవిప్,ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ అన్నారు.శుక్రవారం నరసింహులపేట,మరిపెడ, డోర్నకల్ మండల కేంద్రాల్లో రేషన్ కార్డుల పంపిణీ జరిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత కేసీఆర్కే దక్కుతుందని అన్నారు.ప్రజలు మెచ్చిన పాలన అందించడమే కాంగ్రెస్ లక్ష్యమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇది అధికారంగా భావించడం లేదని.. ప్రజలు తమపై నమ్మకంతో సేవ చేసే అవకాశం ఇచ్చారని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతున్నాయి.నియోజకవర్గ అభివృద్ధికి 500 కోట్లు తీసుకొచ్చాను.కాంగ్రెస్ ప్రభుత్వంలో నిజమైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేసి గూడు నిర్మిస్తున్నట్లు తెలిపారు.అనంతరం రేషన్ కార్డుల పంపిణీ జరిపారు .ప్రభుత్వం నుంచి ఇందిరమ్మ ఇండ్ల ఆడబిడ్డలకు తొలి దఫా సహాయం అందిందని చెబుతుండడం సంతోషంగా ఉందని అన్నారు.ప్రభుత్వ పథకాలు అందుకుంటున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కృతజ్ఞతలుతెలిపారురు.అదేవిధంగా మైనార్టీ పాఠశాల, కాలేజీలో సమస్యలను ప్రిన్సిపల్ లు రిజ్వాన,దాసరి స్వప్న వినతి పత్రం అందజేశారు.జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్,ఇన్చార్జి రవీందర్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ సుధాకర్,డైరెక్టర్ వెంకటేశ్వర్లు ,పట్టణాధ్యక్షుడు సుమీర్ జైన్, హరికృష్ణ,మండల అధ్యక్షుడు జగదీష్,శీలం శ్రీనివాస్,మాదా శ్రీనివాస్,హనుమ ,రెడ్డబోయిన శంకర్, ఏపూరి రమణ,దబ్బ శీను,మామిడి నాగరాజు, ఖాదర్ బాబా,కాసం శేఖర్, నాని యాదవ్ మున్నా,వీర బాయి తదితరులున్నారు

# సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తం గా ఉండాలి





## కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి

కనిగిరి స్వర్ణ సాగరం జూలై 26

వర్షాకాలం సమీపిస్తున్నందున సీజనల్ వ్యాధుల ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కనిగిరి పురపాలకసంఘం కార్యాలయంలో హెల్త్ సెక్రెటరీలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సచివాలయాల హెల్త్ సిబ్బందికి సీజనల్ వ్యాధులపై సమావేశాలు నిర్వహించాలని తెలిపారన్నారు. సచివాలయాల పరిధిలోని ప్రజలకు సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులకు గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తాగునీరు కాచి వడపోసి తాగాలని, బయట ఆహార పదార్థాలు తీసుకోకుండా వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలన్నారు. డెంగీ వ్యాధికి కారకాలైన దోమలు వ్యాపించకుండా పాత వాటర్ బాటిల్స్, టైర్లు, తొట్లు, పాత్రలో నీరు నిల్వ ఉండకుండా తొలగించాలన్నారు. పట్టణంలోని సచివాలయాల పరిధిలో శుక్రవారం ఫ్రై డే -డ్రై డే కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, హెల్త్ అసిస్టెంట్ చెన్న కేశవ, హెల్త్ సేక్రటీలు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తోలి అడుగు కూటమి ప్రభుత్వం





## తల్లికి వందనం డబ్బులు ఎవరు వేశారో పిల్లలకు చెప్పండి
## కూటమి ప్రభుత్వంలోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు
## ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

గుడిపాల స్వర్ణ సాగరం జూలై 25

గుడిపాల మండలంలోని ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అంతమంది పిల్లలకు కూటమి ప్రభుత్వం తల్లికి వందనం ద్వారా డబ్బులు వేసింది ఇలాంటి మంచి పథకం గురించి అందరికీ చెప్పాల్సిన అవసరం ఉంది ఈ డబ్బులు ఎవరు వేశారో ఎంత వేశారో పిల్లలకు తెలియ చెప్పాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గుడిపాల మండలం చిత్తపార, సి.బండపల్లి, వెప్పాలమాను చేను, పాపసముద్రం గ్రామ పంచాయతీల పరిధిలో పర్యటించారు చిత్తపారలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి, వ్యవస్థలన్నీ నాశనం చేసిందన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి కృషితో రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విద్యార్థులకు తల్లికి వందనం నిధులు అందించినట్లు చెప్పారు. గ్రామంలో ప్రజా వేదిక కార్యక్రమాలను నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు చిత్తపారకు వచ్చే ఆర్టీసీ బస్సును పాఠశాల సమయానికి తగిన విధంగా మార్పు చేయాలని విద్యార్థులు, ప్రజలు కోరారు నూతన బోరు, ట్యాంకు నిర్మాణం చేపట్టాలని మహిళలు విన్నవించారు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తామని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, గోకులం షెడ్లను నిర్మించడం జరిగిందన్నారు ఇతర సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు సుబ్బానాయుడు, అనిల్, బాలాజీ నాయుడు, సుమతి, హరి, బాలసుబ్రహ్మణ్యం యాదవ్ గోవింద్ యాదవ్ ఎంపీటీసీలు, సర్పంచులు, గ్రామ కమిటీ కన్వీనర్లు, కో కన్వీనర్లు, అనుబంధం కమిటీల సభ్యులు పాల్గొన్నారు.



# ప్రముఖ వ్యాపారవేత్త వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలికి మాధవరెడ్డి జన్మదిన వేడుకలు



నాయుడుపేట స్వర్ణ సాగరం జూలై 25

ప్రముఖ వ్యాపారవేత్త,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి జన్మదిన వేడుకలను నేడు ఘనంగా నిర్వహిస్తున్నట్లు కుమారుడు సుదీప్ రెడ్డి,కేఎంఆర్ అభిమానులు ఓ ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పాల్గొంటారని అన్నారు.నాయుడుపేట నేషనల్ హైవే (కేఎమ్ఆర్)కన్వెన్షన్ సెంటర్ వద్ద సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల లోపు కేఎంఆర్ జన్మదిన వేడుకలు జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,వ్యాపారవేత్తలు అందరు పాల్గొంటారని ఈ సందర్భంగా కొనియాడారు.

# కనిగిరిలో కుక్కల నియంత్రణకు చర్యలు

## కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి

కనిగిరి స్వర్ణ సాగరం జూలై 26

కనిగిరి పట్టణంలో కుక్కల నియంత్రణ కొరకు అవసరమగు ఆపరేషన్ నిర్వహించి వ్యాక్సినేషన్ చేయుటకు పశుగణాభివృద్ధి వారి సహకారంతో త్వరలో ప్రారంభిస్తున్నట్లు మునిసిపల్ కమీషనర్ పి. కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కనిగిరి పురపాలక సంఘం పరిధిలోని టకారిపాలెం, దేవాంగనగర్, గార్లపేట రోడ్డు, ఇందిరా కాలని, పాతూరు తదితర ప్రాంతాల్లో కుక్కలను పట్టివేతకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కమీషనర్ కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తమ వీధుల్లో కుక్కల బెడద ఉన్నదని ఫిర్యాదు చేయడంతో విపరీత స్వభావం కలిగిన 600 కుక్కలను గుర్తించామన్నారు. ప్రత్యేక దళం ద్వారా వాటిని పట్టించి కర్నూలు అడవిలో వదిలి వేయనున్నట్లు తెలిపారు. ప్రజలు మిగిలిపోయిన ఆహార వ్యర్థ పదార్థములను, చెత్తను రోడ్లపై పడవేయడం వలన ఆహరం కొరకు కుక్కలు, కోతులు ఆ ప్రదేశమంతా ఇబ్బంది కల్గిస్తున్నట్లు గుర్తించడమైనదని తెలిపారు. పట్టణంలో కుక్కల వలన ఇబ్బందులు పడుతున్న ప్రజలు ఆయా సచివాలయాల శానిటరీ సెక్రెటరీలకు తెలియ చేయాలన్నారు. కావున మన పట్టణం %-% మన బాధ్యతగా భావించి పరిశుభ్రత విషయంలో ప్రజలు సహకరించాలని కోరడమైనది.







# పరువాల అందాలతో ఆకట్టుకుంటున్న సోనాల్ చౌహాన్



## ‘మేఘాలు చెప్పిన ప్రేమ కథ’ ట్రైలర్ రిలీజ్

మత్తు వదలరా ఫేం.. టాలీవుడ్ యువ నటుడు నరేష్ అగస్త్య ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ‘మేఘాలు చెప్పిన ప్రేమ కథ’ ఈ సినిమాకు విపిన్ దర్శకత్వం వహిస్తుండగా.. ఆగష్టు 22న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే సినిమా లవ్ కమ్ మ్యూజికల్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతుంది. తన అమ్మమ్మ కన్న కలలను మనవడు నేరవేర్చడానికి ఏం చేశాడు అనేది ఈ సినిమా స్టోరీ. ఉమా దేవి కోటా నిర్మించిన ఈ చిత్రానికి మోహనా కృష్ణ అద్భుతమైన విజువల్స్ అందించగా, జస్టిన్ ప్రభాకరన్ సంగీతం సమకూర్చారు. రబియా ఖాటూన్ కథానాయికగా నటిస్తుండగా.. రాధికా శరత్ కుమార్, విరాజిత, తులసి, సుమన్, తనికెళ్ల భరణి, ఆమని వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.



## బిడ్డ కోసం అప్పుడే మొదలుపెట్టేశారు

మెగాహీరో వరుణ్ తేజ్ త్వరలో తండ్రి కాబోతున్నాడు. ఈ ఏడాది మే నెలలో తన భార్య లావణ్య త్రిపాఠి ప్రెగ్నెన్సీతో ఉన్న విషయాన్ని బయటపెట్టాడు. అప్పటినుంచి ఓవైపు సినిమా చేస్తూనే మరోవైపు భార్యతో ఎప్పటికప్పుడు టూర్స్ వేస్తూనే ఉన్నాడు. ఇకపోతే పుట్టబోయే బిడ్డ కోసం ఇప్పటినుంచే షాపింగ్ కూడా మొదలుపెట్టేశారు. ఈ విషయాన్ని స్వయంగా లావణ్య త్రిపాఠినే బయటపెట్టింది. నాగబాబు కొడుకు వరుణ్ తేజ్. ‘ముకుంద’ సినిమాతో హీరోగా పరిచయమయ్యాడు. ఫిదా, కంచె లాంటి చిత్రాలతో ఆకట్టుకున్నాడు. ఎఫ్ 2, ఎఫ్ 3 మూవీస్‌తో హిట్స్ కొట్టాడు. కానీ తర్వాత నుంచి సినిమాలైతే చేస్తున్నాడు గానీ సక్సెస్ కాలేకపోతున్నాడు. గతేడాది ‘మట్కా’తో వచ్చాడు కానీ ఫలితం లేకుండా పోయింది. ప్రస్తుతం ఓ హారర్ కామెడీ చిత్రం చేస్తున్నాడు. అసలు విషయానికొస్తే తనతో కలిసి సినిమాలు చేసిన హీరోయిన్ లావణ్య త్రిపాఠిని ఆరేడేళ్ల పాటు ప్రేమించిన వరుణ్ తేజ్.. 2023 నవంబరులో పెళ్లి చేసుకున్నాడు. ఈ మే నెలలో తాము తల్లిదండ్రులు కాబోతున్న విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. ఇప్పుడు రాబోయే బేబీ కోసం షాపింగ్ చేయడం లాంటివి చూస్తుంటే మరో నెలరోజుల్లో గుడ్ న్యూస్ చెబుతారేమో అనిపిస్తుంది.




## విజయ్ దేవరకొండ, సందీప్ వంగా, గౌతమ్.. ‘కింగ్‌డమ్ బాయ్స్ పాడ్‌కాస్ట్’ వచ్చేసింది

టాలీవుడ్ స్టార్ కథానాయకుడు విజయ్ దేవరకొండ మరో వారం రోజుల్లో(జూలై 31) కింగ్‌డమ్ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించగా.. సితార ఎంటర్‌టైనమెంట్స్‌పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. యాక్షన్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ భోర్సే కథానాయికగా నటిస్తుంది.. సత్యదేవ్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. జూలై 31న ఈ సినిమా రాబోతుండడంతో ప్రమోషన్స్ మొదలుపెట్టింది చిత్రయూనిట్. ఇందులో భాగంగా చిత్రబృందం ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ‘కింగ్‌డమ్ బాయ్స్ పాడ్‌కాస్ట్’ పేరుతో ఒక ప్రత్యేక ఇంటర్వ్యూను విడుదల చేసింది. ఈ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో దర్శకుడు గౌతమ్ తిన్ననూరితో పాటు దర్శకుడు సందీప్ రెడ్డి వంగా, విజయ్ దేవరకొండ ఉన్నారు. ఈ పాడ్ కాస్ట్‌లో కింగ్‌డమ్ సినిమా విషయాలతో పాటు సందీప్ అప్‌కమింగ్ ప్రాజెక్ట్ స్పిరిట్, విజయ్ అప్‌కమింగ్ చిత్రాలపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తుంది.



## ‘కింగ్‌డమ్’ డబ్బింగ్ పూర్తి చేసిన భాగ్యశ్రీ భోర్సే

రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ కథానాయకుడిగా, గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రాబోతున్న పాన్ ఇండియా చిత్రం ‘కింగ్‌డమ్స జూలై 31న రాబోతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. ఇందులో విజయ్ దేవరకొండ స్పై ఏజెంట్‌గా కనిపించబోతున్నాడు. భాగ్యశ్రీ భోర్సే కథానాయికగా నటిస్తుంది. సితార ఎంటర్‌టైనమెంట్స్‌పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. అయితే ఈ సినిమాలో తన పాత్రకు సంబంధించి నటి భాగ్యశ్రీ భోర్సే డబ్బింగ్ పూర్తి చేసుకుంది. ఆమె డబ్బింగ్ స్టూడియోలో ఉన్న ఒక చిత్రాన్ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఈ విషయాన్ని అభిమానులతో పంచుకున్నారు.